RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్
సంపుటి : 3, సంచిక : 281

ఆదివారం
అక్టోబర్ 12, 2025

పేజీలు : 4
వెల : రూ.3-00



చొరబాట్లే ముస్లిం జనాభా పెరుగుదలకు కారణమని అమిత్ షా వాదన

3లో..



# ఆకర్షణీయ 'టీ-స్క్వేర్'

- నవంబర్ నెలాఖరు నాటికి ప్రాజెక్టు పనుల ప్రారంభం
- ఐటీ కంపెనీలకు కేంద్రమైన రాయదుర్గం ప్రాంతంలో..
- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

హైదరాబాద్ నగరంలో ఐటీ కంపెనీలకు కేంద్రమైన రాయదుర్గం ప్రాంతంలో అత్యంత ఆకర్షణీయంగా టీ–స్క్వేర్ నిర్మాణం జరగాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



అధికారులను ఆదేశించారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా ఒక ఆకర్షణీయ ౦మైన కేంద్రంగా ఉండాలని, నవంబర్ నెలాఖరు నాటికి ఆ ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని చెప్పారు. ముఖ్యమంత్రి కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఏఐ హబ్, టీ–స్క్వేర్ తదితర అంశాలపై శనివారం సమీక్షిం చారు. హైదరాబాద్ లో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన టీ–స్క్వేర్ ప్రాజెక్టుపై ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. టీ–స్క్వేర్ నగరంలోనే ఒక ఐకానిక్ భవనంలా ఉండాలని, అందుకు అనుగు ణంగా డిజైన్, నిర్మాణంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. టీ–స్క్వేర్ డిజైన్ పర్యాటకులను ఆకర్షించడం, రెస్టారెంట్లు, వ్యాపారం వంటి అంశాలు పరిగణలోకి తీసుకోవాలని చెప్పారు.

"ఆ ప్రాంతం 24 గంటలూ సందర్శకులను ఆకట్టుకునేలా ప్రదేశాన్ని తీర్చిదిద్దాలి. పెద్ద ఎలక్ట్రానిక్ డిస్‌ప్లేలు, రంగురంగుల డిజిటల్ ప్రకటనల ద్వారా ప్రపంచ స్థాయి డిజిటల్ డిస్‌ప్లే తో రూపొందించాలి. యాపిల్ లాంటి ప్రపంచ ప్రామ ుఖ్యత కలిగిన సంస్థలు అక్కడ వ్యాపారం నిర్వహించేలా ఉండాలి." అని వెల్లడించారు.

**– పార్కింగ్ పై ఫోకస్**

"పార్కింగ్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వాహనాల విషయంలో ఎలాం

మిగతా 2వ పేజీలో..

మారుతున్న రాజకీయ పరిస్థితుల్లో

## మావోయిస్టు నిర్మాణానికి సవాళ్లు



- సిద్ధాంత విభేదాలు.. ఆరోగ్య ఒత్తిడితో మావోయిస్టు నేతల లొంగుబాటు
- "పార్టీ మారాలి కానీ మారలేదు.. వికాస్ కీలక వ్యాఖ్యలు
- ఎన్‌కౌంటర్లు, అంతర్గత ఒత్తిడులు..
- అడవుల నుంచి బయటకువచ్చిన కమిటీ సభ్యులు

డెస్క్ : తెలంగాణ మావోయిస్టు చరిత్రలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీ అంతర్గతంగా సిద్ధాంత భావజాలంపై తీవ్ర విభేదాలు, వ్యక్తిగతంగా ఆరోగ్య సమస్యలు ఏర్పడటంతో కొందరు కీలక నేతలు అధికారుల ముందుకు వచ్చి లొంగిపోయారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు, దక్షిణ బస్తర్ డీవీసీ ఇన్‌చార్జిగా పనిచేసిన కుంకటి వెంకటయ్య అలియాస్ వికాస్ మాట్లాడుతూ, "సామాజిక రాజకీయ పరిస్థితులు మారుతున్నప్పుడు పార్టీ పాలసీలు కూడా మారాల్సి ఉంటుంది. కానీ ఆ మార్పు జరగకపోవడంతో విభేదాలు మరింత పెరిగాయి" అని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో డీజీపీ బీ.శివధర్ రెడ్డి సమక్షంలో

మిగతా 2వ పేజీలో..

## సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

**వేద న్యూస్,సూర్యాపేట ప్రత్యేక ప్రతినిధి :**



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం రానున్నారు. దివంగత మాజీ మంత్రి తుంగతుర్తి, సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా సంతాప సభలో సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం పాల్గొననున్నారు. తుంగతుర్తి లోని స్థానిక జాతీయ రహదారి 365 వద్ద గల స్టేడియంలో సంతాప సభ జరగనున్నది. ఈ సందర్భంగా శనివారం సూర్యాపేట ఎస్పి నరసింహ సంతాప సభ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ మాజీమంత్రి రామ్ రెడ్డి 11వ రోజు పురస్కరించుకొని ఆదివారం సంతాప సభ తుంగతుర్తి హెడ్ క్వార్టర్ లో నిర్వహించనున్నారని ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక శాసనసభ్యులు మందుల సామీలు ఇతర క్యాబినెట్ మినిస్టర్లు రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభకు రానున్నారని ఆయన తెలియజేశారు. ఈ సంతాప సభకు అభిమానులు దాదాపు 50 వేల మంది రానున్నారని అంచనా వేస్తున్నామని దానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నారని ఎస్పీ తెలియ జేశారు. ఈ సంతాప సభకు ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నాయకులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించామని తెలియజేశారు. ఆయనతోపాటు దివంగత మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట జిల్లా డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, గుడిపాటి నరసయ్య,సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, గుడిపాటి సైదులు, పోతు భాస్కర్, డిఎస్పి ప్రసన్నకుమార్, సిఐ నరసింహారావు, ఎస్సై క్రాంతి కుమార్, ఆర్డిఓ, తదితరులు పాల్గొన్నారు.


ఐపీఎస్ అధికారి పూరణ్‌కుమార్ విషాద

## మరణంపై సీఎం రేవంత్ తీవ్ర ఆవేదన



డెస్క్ : సీనియర్ ఐపీఎస్ అధికారి, హర్యానా అదనపు పోలీసు డైరెక్టర్ జనరల్ (ఎడీజీపీ) వై పూరణ్‌కుమార్ ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ ఘటనపై తీవ్ర షాక్ వ్యక్తం చేశారు. ఒక ఉన్నత స్థాయి పోలీసు అధికారి కూడా కులవివక్ష దాడులను తట్టుకోలేక చివరకు ప్రాణాలు తీసుకోవాల్సి వచ్చిన పరిస్థితి దేశం వెంుత్తానికి

మిగతా 2వ పేజీలో..



# రూ. 1.86 కోట్ల స్కామ్!

**- హనుమకొండ జిల్లాలో వరి సేకరణలో.. - అతిపెద్ద ఆర్థిక మోసం వెలుగులోకి..**

**వేద న్యూస్, శాయంపేట:**

హనుమకొండ జిల్లాలోని శాయంపేట మండలంలో వరి సేకరణ ప్రక్రియలో ఒక పెద్ద ఆర్థిక మోసం బయటపడింది. అధికారులు, ప్రైవేట్ వ్యక్తులు.. కల్పిత రైతులను సృష్టించి, 2024-25 రబీ సీజన్‌లో నిజమైన రైతుల కోసం ఉద్దేశించిన ప్రభుత్వ నిధులను స్వాహా చేయడానికి కుట్ర పన్నారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్స్ సీవీ, ఈవో పర్యవేక్షణలో, కమిషనర్ (సివిల్ సప్లయిస్) సూచనలను అనుసరించి ఈటీఎఫ్ టీమ్ ద్వారా వివరణాత్మక విచారణ నిర్వహించారు. ఈ విచారణలో శాయంపేట ,కాట్రపల్లి గ్రామాల్లో ఉన్న ఐకేపీ వరి సేకరణ కేంద్రాలలో (పీపీసీలు) పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్టు గుర్తించినట్లు తెలుస్తోంది.

**- నకిలీ రైతు ప్రొఫైల్స్ సృష్టించి మోసం**

హనుమకొండ జిల్లాలోనీ కమలాపూర్ గ్రామంలోని మెస్సర్స్ సాంబశివ మినీ మోడరన్ రైస్ మిల్ యజమాని బెజ్జంకి శ్రీనివాస్ ఈ మోసానికి సూత్రధారి అని దర్యాప్తులో తేలినట్టు సమాచారం. సదరు మిల్ యజమాని తన కుటుంబ సభ్యులు, మధ్యవర్తులు కొంతమంది వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి, అధికారిక ఆన్ లైన్ వరి సేకరణ నిర్వహణ వ్యవస్థ (ఓపీఎంఎస్) పోర్టల్ ఉపయోగించి అతను 12 కల్పిత రైతు ప్రొఫైల్‌లను మోసపూరితంగా సృష్టించి..278 ఎకరాల భూమిని సాగు చేస్తున్నట్లు ఆ రైస్ మిల్లుకు 8,049.6 క్వింటాళ్ల వరిని సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ అవకత వకల ద్వారారూ.1,86,63,088 మొత్తాన్ని తప్పుగా క్లెయిమ్ చేసి నకిలీ లబ్ధిదారుల ఖాతాల్లోకి బదిలీ చేశారని, వీరిలో ఎక్కువ మంది మిల్లు యజమాని దగ్గరి బంధువులు ఉన్నట్టు వినికిడి. నిందితులపై భారతీయ న్యాయ సంహిత, ఇతర వర్తించే చట్టాల ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ సిఫార్సు చేసినట్టు సమాచారం. తదుపరి దర్యాప్తు క్రిమినల్ ప్రాసిక్యూషన్ ప్రారంభించి



నున్నారు. హనుమకొండ జిల్లా పౌర సరఫరాల శాఖ పర్యవేక్షణలో శాయంపేట పోలీసులు విచారణ చేపట్టనున్నట్టు సమాచారం.

## మారుతున్న రాజకీయ పరిస్థితుల్లో మావోయిస్టు నిర్మాణానికి సవాళ్లు

వెంకటయ్యతో పాటు మొగిలిచర్ల వెంకట్రాజు అలియాస్ చందు, తోడెం గంగ అలియాస్ సోనీ వంటి కీలక నాయకులు లొంగుబాటు చేశారు. తాజా ఎన్‌కౌంటర్‌లు, అడవుల్లో భద్రతా వ్యవస్థ ముమ్మరం కావడంతో పార్టీ శక్తి తగ్గిందని, ఈ ఒత్తిడి కారణంగా కూడా అనేక మంది అడుగు వెనక్కు వేస్తున్నారని అధికారులు తెలిపారు. వెంకటయ్య మాట్లాడుతూ "పార్టీ పద్ధతులు మారాల్సిన అవసరం ఉన్నప్పటికీ, పాత విధానాలే కొనసాగించడం వల్ల నష్టం జరిగిందని గ్రౌండ్‌లో ఉన్న కేడర్ కూడా భావిస్తోంది" అని స్పష్టం చేశారు. ఆరోగ్య సమస్యలు వ్యక్తిగతంగా ఒత్తిడిని పెంచాయని, ఆ జీవితం నుండి బయటపడాలని నిర్ణయం తీసుకున్నానని అన్నారు. ఇటీవల కాలంలో తెలంగాణ, సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టు కార్యకలాపాలు గణనీయంగా తగ్గడంతో, ప్రభుత్వ సమర్థనతో లొంగుబాటు కోసం సురక్షిత మార్గాలు ఏర్పాటయ్యాయని డీజీపీ తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కీలక నేతలు కూడా ముందుకు వచ్చే అవకాశాలను భద్రతా విభాగం పరిశీలిస్తోంది.

## ఐపీఎస్ అధికారి పూరణ్‌కుమార్ విషాద మరణంపై సీఎం రేవంత్ తీవ్ర ఆవేదన

దిగ్భ్రాంతి కలిగించే అంశమని ఆయన అన్నారు. "ఒక ఎడీజీపీ స్థాయి అధికారి మీద కూడా కుల పేరుతో ఇంత అమానుష వేధింపులు జరుగుతున్నాయంటే, సాధారణ ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులను అంచనా వేయడం కష్టం కాదు" అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. ఇటువంటి ఘటనలు కేవలం ఒక వ్యక్తికి జరిగిన అన్యాయం మాత్రమే కాకుండా, రాజ్యాంగం, సమానత్వం, న్యాయం అన్న విలువలను ఛాలెంజ్ చేస్తున్న దుష్ప్రవర్తనగా ఆయన పేర్కొన్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలపై ద్వేషం, కుల అసహనం పెరుగుతుండటం సమాజ శాంతి వ్యవస్థను విషపూరితం చేస్తోందని హెచ్చరిస్తూ"దళితుడు సాధారణ ఉద్యోగి అయినా, ఐపీఎస్ అధికారి అయినా అన్యాయం అన్యాయమే. కులం పేరుతో హింస, అవమానాలు అంగీకరించబోవడం లేదు" అని సీఎం స్పష్టం చేశారు.

### ఆపదలో ఉన్నవారికి అండగా
# బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్


**వేద న్యూస్, వరంగల్ టౌన్:**



ఆపదలో ఉన్నవారికి బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. మడికొండలో అనారోగ్యంతో మృతి చెందిన బాలుడు లక్కీ కుటుంబానికి శనివారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10,000 రూపాయలతో పాటు క్వింటా బియ్యం అందించారు.ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లా, కాజీపేట మండలం,మడికొండ నగరంలోని 64వ డివిజన్ మడికొండ వాస్తవ్యులు మిర్యాల యశోద- రమేష్ దంపతుల కుమారుడు నాలుగు సంవత్సరాల లక్కీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసి తీవ్ర దిగ్భ్రాంతి కి లోనైనట్లు చెప్పారు.అత్యంత చిన్న వయసులోనే లక్కీ మృతి చెందడం బాధాకరమని అన్నారు.ఈ సందర్భంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రమేష్ కుటుంబాన్ని ఆదుకునేందుకు బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 వేల ఆర్థిక సాయం తో పాటు క్వింటా బియ్యం అందజేసినట్లు,బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ లోకి మహిళా సంఘాల నాయకులు ప్రవేశం పొందడం సంతోషంగా ఉందని దేవేందర్ ముదిరాజ్ తెలిపారు. అనంతరం టిపిఆర్టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మన్నే చంద్రయ్య పటేల్ మాట్లాడుతూ పేదరికంలో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవడంలో ఉన్న ఆనందం మరెందులోనూ ఉండదని,ఈ సందర్భంగా తన స్టూడెంట్ లక్కి తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ బాధ్యులు బోనాల రమేష్, మన్నే చంద్రయ్య, నీరటి రాజు,రావులకార్ వెంకటేష్, పసుల లత,బొల్లం విజయ లక్ష్మి, అన్నెబోయిన రమాదేవి,పుప్పాల వ్యూహ,తుల రక్షిత తో పాటు లక్కి తల్లితండ్రులు మిర్యాల యశోద రమేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పుతో బీసీలకు అన్యాయం..!

## - కొత్తపేట సబిత



**వేద న్యూస్, హనుమకొండ :**

తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సర్వే ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీఓ నంబర్ 9ను హైకోర్టు రద్దు చేయడంపై జగతి బీ.సీ. సమానత్వ సాధన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కొత్తపేట సబిత తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతున్న జగతి బీసీ సమానత్వ సాధన సంక్షేమ సంఘం ఎప్పటికీ సామాజిక న్యాయ సూత్రాలకు కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పు బీసీ వర్గాల రాజకీయ ప్రాతినిధ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు. "తెలంగాణ ఏర్పాటుకి మూలకారణమైన సామాజిక న్యాయం నినాదం నేటి పరిస్థితు ల్లో దెబ్బతింటోంది. బీసీలకు అధిక ప్రాతినిధ్యం కల్పించాలనే ప్రభుత్వ ప్రయత్నం న్యాయపరంగా తగిన రీతిలో బలపరచ కపో వడం బాధాకరం" అని కొత్తపేట సబిత అన్నారు.

# మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశం

**వేద న్యూస్, చొప్పదండి:**




కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సత్యప్రసన్న మాట్లాడుతూ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు యొక్క అదేశానుప్రకారం దేశ వ్యాప్తంగా ఓటు చోరీ హస్తాక్షర సేకరణ కార్యక్రమం గ్రామాలలో మరియు పట్టణాలలో చేపట్టాలని కోరారు. అదేవిధంగా మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేయాలని కోరుతూ రాబోవు స్థానిక ఎలక్షన్ లో కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ మహిళలకు సముచిత స్థానం కల్పించడానికి సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ను వాడకూడదని పేపర్ గ్లాస్ బదులుగా గాజు గ్లాస్ లు కాని స్టీల్ గ్లాసులు వాడాలని చెప్పారు. కొన్ని గాజు గ్లాసులు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నకు అందజేసారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నగర అధ్యక్షురాలు వెన్నం రజిత, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు పద్మ, సుశీల, జిల్లా వైస్ ప్రెసిడెంట్లు హసీనా, స్వరూప, కరీంనగర్ జిల్లా మహిళా మండల పట్టణ అధ్యక్షులు పుష్పలత, పద్మ, స్వప్న, రాజేశ్వరి, రాధ, రజిత, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ అసిస్టెంట్లకు తీపి కబురు

**- సర్వీసు క్రమబద్ధీకరణకు లైన్ క్లియర్ - జేఏసీ వినతిపై స్పందించిన సీసీఎల్ఏ**
**- సర్వీసు క్రమబద్ధీకరణపై కలెక్టర్లకు మార్గదర్శకాలు**

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**



జూనియర్ అసిస్టెంట్లకు సర్వీసు క్రమబద్ధీకరణకు లైన్ క్లియర్ అయ్యింది. వారి సర్వీసు క్రమబద్ధీకరణపై సీసీఎల్ఏ ఉన్నాతాధికారులు కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జూనియర్ అసిస్టెంట్ల నియామకం జరిగి 2025 ఆగస్టు 9 నాటికి రెండు సంవత్సరాలు పూర్తయింది. కానీ వారి సర్వీసు క్రమబద్ధీకరణపై స్పష్టత లేదు. ఈ క్రమంలోనే తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి ఆద్వర్యంలో జూనియర్ అసిస్టెంట్ల సర్వీసు ను క్రమబద్ధీకరించాలని టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ ప్రతినిధులు సీసీఎల్ఏ కమిషనర్‌కు వినితిపత్రం అందించారు. అలాగే జిల్లాల కలెక్టర్లు కూడా సీసీఎల్ఏ కమిషనర్‌ను కోరారు. వీటిపై స్పందించిన సీసీఎల్ఏ కమిషనర్ జూనియర్ అసిస్టెంట్ల క్రమబద్ధీకరణపై కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బదిలీ ద్వారా నియామకం అయిన జూనియర్ అసిస్టెంట్లు కేడర్ కు తెలంగాణ రాష్ట్ర సబార్డినేట్ సర్వీస్ రూల్స్, 1996 యొక్క రూల్ నెం.16 (సీ) (%అఅ%) వర్తిస్తుందని తెలియజేశారు. బదిలీ ద్వారా నియామకం కాబడిన ఉద్యోగులకు ఒక సంవత్సరం ప్రొబేషన్‌లో ఉంటుందని కలెక్టర్లకు జారీ చేసిన ఆదేశాలలో స్పష్టంగా తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కలిసిన వారిలో శ్రీ కోమాండ్ల రాజు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, రవి ఎడ్ల, జిల్లా ఉపాధ్యక్షులు, జనగామ జిల్లా, మరియు కర్ణకంటి రాజేష్, జిల్లా ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకర్షణీయ 'టీ-స్క్వేర్'

టి ఇబ్బందులు రాకుండా ప్రణాళికలు ఉండాలి. వినోదం, సాంస్కృతిక కార్యక్రమా లు, వాణిజ్య కార్యకలాపాలతో పాటు కార్పొరేట్ అవసరాలకు అనుగుణంగా టీ-స్క్వేర్ రూపుదిద్దుకోవాలి.. "అని చెప్పారు. హైదరాబాద్ లో ఒక ఆర్టిఫిషియల్ ఇంటె లిజెన్స్ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుపై ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న ఏ ఐ ప్రాజెక్టులు, స్టార్టప్‌లు, సెంటర్లను ఒకే చోట కలిపి, ప్రపంచ ఏ ఐ కంపెనీలు, పరిశోధనా సంస్థలు, అంతర్జాతీయ హబ్‌లతో భాగస్వామ్యం చేసేందుకు ఈ హబ్ ఉపయోగపడాలని స్పష్టం చేశారు.

# సంపాదకీయం

తెలంగాణ ఎన్నికలపై పెరుగుతున్న విశ్వాస సంక్షోభం
- ఎన్నికలు వాయిదా కాదు, విశ్వాసం వక్రీకరణ
- ప్రభుత్వం, హైకోర్టు మధ్య నడుస్తున్న అసలు పోరు
- అధికారాల తగాదా మధ్య మర్చిపోతున్న ప్రధాన సత్యం
- వ్యవస్థలు ఢీకొంటున్నాయి కానీ ప్రజాస్వామ్యం నిశ్శబ్దంగా చూస్తోంది
- న్యాయ వాదనలు, రాజకీయ వాదనలు
- మధ్యలో నిలిచిన ప్రజల అధికారం

తెలంగాణ రాజకీయ వాతావరణంలో ప్రభుత్వం మరియు హైకోర్టు మధ్య ఎన్నికల నిర్వహణపై జరుగుతున్న వాదోపవాదాలు ప్రజాస్వామ్య గౌరవంపై ఒక గంభీరమైన చర్చను తెరపైకి తెచ్చాయి. ఎన్నికలు ఒక సాధారణ పరిపాలనా ప్రక్రియ కాదు. అవి ప్రజల విశ్వాసానికి ప్రతిబింబం. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు అయితే, ఆ హక్కును అమలు చేసేందుకు ఎన్నికల కమిషన్ నుంచి పరిపాలన వరకు ప్రతి వ్యవస్థ జాగ్రత్తగా పనిచేయాల్సిన బాధ్యత ఉంటుంది. కానీ ఇప్పుడు పరిస్థితి అలాకాక వేరే దిశగా సాగుతున్నట్లు కనిపిస్తోంది. ప్రభుత్వం వివిధ పరిపాలనా కారణాలు చెబుతూ ఎన్నికల ప్రక్రియను వాయిదా వేసే అవకాశాలపై చర్చ సాగిస్తుంటే, హైకోర్టు మాత్రం ఎన్నికల ప్రక్రియను ఆలస్యం చేయడం రాజ్యాంగ పరమైన విలువలకు వ్యతిరేకమని గట్టిగా హెచ్చరిస్తోంది. ఈ రెండు వర్గాల మధ్య నిలిచేది నిజానికి అధికార పోరు కాదు. అది ప్రజా అధికారాన్ని ఎవరు గౌరవిస్తారనే ప్రశ్న. ప్రభుత్వం విధానాలు రూపొందించగలదు, అమలు చేసగలదు. కానీ ప్రజాస్వామ్యంలో అత్యున్నత అధికారం ప్రజలదే. ప్రజలు ఓటు ద్వారా అధికారాన్ని అందజేస్తారు, తిరిగి తీసుకునే సామర్థ్యమూ వారికి ఉంది. అలాంటి సందర్భంలో ఎన్నికలను సకాలంలో నిర్వహించకపోవడం ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే చర్యగా భావించాల్సి వస్తోంది.

హైకోర్టు పాత్రను కొందరు జోక్యంగా చూస్తున్నారు. కానీ న్యాయ వ్యవస్థ యొక్క అసలు ధర్మం, ప్రజల హక్కులను కాపాడటం. ఎన్నికలు జరగకపోతే ప్రజల ఓటు హక్కు నిలిపివేయబడినట్టే. ప్రభుత్వం ఏదైనా పరిపాలనా కారణం చెబితే అది సరిపోదు. ప్రజాస్వామ్య విలువల కోసం పనిచేసే ప్రభుత్వానికి ఎన్నికల నిర్వహణ ఆలస్యం చేయాలని చెప్పే హక్కు లేదు. వ్యవస్థలు స్వతంత్రంగా ఉండాలి. ఎన్నికల కమిషన్ నిజంగా స్వతంత్రంగా ఉన్నదా అన్న ప్రశ్న కూడా ఈ సందర్భంలో ముందుకు వచ్చింది. రాజకీయ ఒత్తిడి లేకుండా ఒక వ్యవస్థ తన విధిని నిర్వర్తించగలదా లేదా అన్నది ఈ సంఘటనల ద్వారా వెలుగులోకి వస్తోంది.

ఎన్నికలు ఆలస్యం అయితే కోర్టు చెప్పినట్టుగా అది కేవలం ఒక తేదీ మార్పు కాదు. అది రాజ్యాంగ విలువల పట్ల నిర్లక్ష్యం. ప్రజల ఓటు హక్కును మోయటానికి అర్హత ఉన్న ప్రతి ప్రభుత్వానికి ఎన్నికలను వేళలో నిర్వహించే బాధ్యత ఉంది. ప్రజాస్వామ్యంలో శక్తి కేంద్రం ప్రభుత్వ భవనం కాదు, పోలింగ్ బూత్. బూత్ దగ్గర క్యూలో నిలబడ్డ ఓ సాధారణ ఓటరు చేతిలోనే అత్యున్నత రాజకీయ శక్తి ఉంటుంది. అటువంటి పవిత్ర ప్రక్రియపై ఈ రాజకీయ మరియు చట్టపరమైన యుద్ధం సాగుతుంటే, ఆ పోరాటం ఎవరికి గెలుస్తుందనే దానికన్నా ప్రజాస్వామ్యం గెలవాలనే ఆశ ఎక్కువగా ఉండాలి.

ఈ రోజు హైకోర్టు ప్రభుత్వం మధ్య మాటల ఘర్షణ జరుగుతోంది. రేపు అది ప్రజల నమ్మకం మీద ప్రభావం చూపనివ్వకూడదు. ఎందుకంటే ఎన్నికలు పాలకుల భవిష్యత్తు నిర్ణయించవు, ప్రజల విశ్వాసానికి దారితీయే దిక్సూచి. ఆ విశ్వాసాన్ని కాపాడటానికి తేదీలు కాక విలువలు ముఖ్యం. ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియను ఒక పరిపాలనా కార్యక్రమంగా మాత్రమే చూడటం పెద్ద తప్పు. ఎన్నికలు అన్నది ఫైల్స్ కదిలించటం, సమావేశాలు పెట్టటం, బడ్జెట్ మంజూరు చేయటం అనే లెక్కల ప్రక్రియ కాదు. అది ప్రజలలో న్యాయం, సమానత్వం, భాగస్వామ్యం అనే విలువల్ని రుజువు చేసే క్షణం. ఒక చిన్న గ్రామంలోని సాధారణ ఓటరు నుంచి నగరంలో నివసించే చదువుకున్న పౌరుడు వరకు అందరూ ఒకే క్యూలో నిలబడి ఓటు వేయడమే ప్రజాస్వామ్య మహిమ. అలాంటి పవిత్ర కార్యక్రమానికి ఆలస్యం అనే మచ్చ పడితే ప్రజల హృదయంలో “వ్యవస్థ నమ్మదగ్గదా?” అనే సందేహం మొదలవుతుంది. ఒకసారి ఆ సందేహం జనాల్లో పెరిగితే, ప్రభుత్వం ఎంత మంచి పనులు చేసినా ఆ విశ్వాసాన్ని తిరిగి పొందటం చాలా కష్టం. అందుకే హైకోర్టు “తేదీలు ముఖ్యమేమీ కాదు” అనే భావనను తిరస్కరిస్తోంది. వారి దృష్టిలో, ఎన్నికలు ఆలస్యం కావటం అంటే ప్రజాస్వామ్య హృదయం ఒక క్షణం ఆగినట్టేనని స్పష్టం చేస్తోంది. ఈ సంఘటన ప్రజాస్వామ్యం ఒక పుస్తక నియమాలు కాదు, అది ప్రజల జాగృతి మీద జీవించే భావన అని గుర్తు చేస్తున్నది. హైకోర్టు లేదా ప్రభుత్వం పోరాడుతున్నాయనే డ్రామా బయట కనిపించినా, లోతులో అసలు యుద్ధం ప్రజల హక్కు మరియు అధికారం మధ్యే జరుగుతోంది. ప్రభుత్వాలు మారవచ్చు, కేసులు మారవచ్చు, కానీ ప్రజాస్వామ్య నమ్మకం నిలబడాలి. ప్రతి సారి ఓటరు బూత్‌కి వెళ్లే రోజున, అతని చేతిలో ఒక కాగితం కాదు ు అధికారం ఉంటుంది. ఆ అధికారాన్ని ఆలస్యంతో, చట్టపరమైన తగాదాల పేరిట అడ్డుకునే ప్రయత్నం ఏ రూపంలో వచ్చినా అది ప్రజల హక్కుల మీద దాడిగానే మిగులుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు గెలవటమో, కోర్టులు గెలవటమో కాదు ు ప్రజాస్వామ్యం గెలవాలని కోరుకోవటం మనలాంటివారి నిజ శ్రద్ధ కావాలి.

## గోల్డ్ లోన్ మార్కెట్ దూకుడు..



న్యూఢిల్లీ : దేశంలో సంఘటిత గోల్డ్ లోన్ మార్కెట్ వచ్చే ఏడాది మార్చికల్లా రూ.15 లక్షల కోట్లకు చేరవచ్చని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేస్తున్నది. బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లకు పోటీగా ఇప్పుడు బ్యాంకులు గోల్డ్ లోన్లను మంజూరు చేస్తున్నాయని ఇక్రా చెప్తున్నది. ఈ క్రమంలోనే 2026 మార్చి ఆఖరునాటికి భారతీయ ఆర్గనైజ్డ్ గోల్డ్ లోన్ మార్కెట్ వాల్యూ రూ.15 లక్షల కోట్లను తాకగలదని పేర్కొన్నది. నిజానికి గత ఏడాది సెప్టెంబర్‌లో ఈ మార్కును అందుకోవాలంటే 2027 మార్చిదాకా సమయం పడుతుందని ఇక్రా అంచనా వేసింది. అయితే ఏడాదిలోనే ఆ అంచనాను ఏడాది తగ్గించడం గమనార్హం. ఇక 2027 మార్చికల్లా మార్కెట్ విలువ రూ.18 లక్షల కోట్లకు వెళ్లవచ్చని ఇప్పుడు అంటున్నది. ఈ ఏడాది మార్చి చివరినాటికి గోల్డ్ లోన్లకు సంబంధించి అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ (ఏయూఎం) రూ.11.8 లక్షల కోట్లుగా ఉన్నది.

కిలో వెండి రూ.1,71,500

వెండి ధర శుక్రవారం ఒక్కరోజే కిలో రూ.8,500 ఎగబాకింది. ఢిల్లీలో మునుపెన్నడూ లేనివిధంగా రూ.1,71,500గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్, దేశీయంగా సాధారణ కొనుగోలుదారులతోపాటు పరిశ్రమల నుంచి ఆదరణ పెరగడం.. రేట్లను ఎగదోస్తున్నాయని అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. ఈ క్రమంలోనే గత 3 రోజుల్లోనే కిలో ధర రూ.17,500 పెరిగినట్టు గుర్తుచేస్తున్నది. మరోవైపు బంగారం ధర స్వల్పంగా తగ్గింది. ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాములు రూ.600 దిగి రూ.1,26,000 పలికింది. ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం రూ.440 తగ్గి రూ.1,23,710గా ఉన్నది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) రూ.400 దిగి రూ.1,13,400గా నమోదైంది. గ్లోబల్ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ 16.61 డాలర్లు ఎగసి 3,992.80 డాలర్లుగా ఉన్నది. ఔన్స్ సిల్వర్ 50.01 డాలర్లు పలికింది.

ధరల్ని ఎగదోస్తున్న పాలిటిక్స్

ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాల్లో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలు.. రోజురోజుకూ బంగారం ధరల్ని పరుగులు పెట్టిస్తున్నాయి. ఇన్నాళ్లూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంపే అనుకుంటే.. జపాన్, బ్రిటన్ రాజకీయ నాయకులు సనే తకైచి, నిగెల్ ఫారెగ్ తదితరులూ గోల్డ్ మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నారు. దేశ అప్పులు, వడ్డీరేట్లు, జీడీపీ అంశాల్లో వారి ఆలోచనలు.. ఆ దేశాల సెంట్రల్ బ్యాంకులనూ ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ఏ దేశ ఆర్థిక వ్యవస్థల్లోనైనా ఆ దేశ సెంట్రల్ బ్యాంక్‌ల పాత్ర కీలకం అన్న విషయం తెలిసిందే. దేశ రాజకీయ, ఆర్థిక అంశాలు సెంట్రల్ బ్యాంక్‌ల నిర్ణయాలను తప్పక ప్రభావితం చేస్తాయి. వడ్డీరేట్లు సహా ఇతర ద్రవ్యపరమైన నిర్ణయాల్లో ఈ ప్రభావాన్ని ప్రస్ఫుటంగా చూడవచ్చు. ఈ క్రమంలో రాబోయే రాజకీయ మార్పులు.. వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకుల ద్రవ్యవిధానాలను, బాండ్-స్టాక్ మార్కెట్లు, కరెన్సీ విలువల్ని అస్థిరపర్చే వీలుందన్న అంచనాలతో పసిడి ధరలు దూసుకుపోతున్నాయి. జపాన్‌లో సనే తకైచీ.. ఆ దేశ రాజకీయాల్లో కీలకం కాబోతున్నారన్న వార్తలతో అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం తొలిసారి 4 వేల డాలర్లు పలకడం గమనార్హం. పరిస్థితులు ఇలాగే ఉంటే ధరలు ఇంకా పెరుగుతాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## బాలీవుడ్ బాడీబిల్డర్ వరీందర్ సింగ్ హఠాన్మరణం



పంజాబీ బాడీబిల్డర్, బాలీవుడ్ నటుడు వరీందర్ సింగ్ (47) హఠాన్మరణం చెందడంతో సినీ, బాడీబిల్డింగ్ వర్గాల్లో తీవ్ర దిగ్భ్రాంతి నెలకొంది. శుక్రవారం అతడు హృదయసంబంధిత సమస్యలతో లిలిజలంధర్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చేరగా, చికిత్స పొందుతూ గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయినట్లులిలి అతని కుటుంబ సభ్యులు తెలిపారు. 2009లో మిస్టర్ ఇండియా టైటిల్ గెలుచుకున్న వరీందర్‌లిలి, అదే జోష్‌తో అంతర్జాతీయ స్థాయిలోనూ తన ప్రతిభ చాటుకున్నాడు. లిలిమిస్టర్ ఆసియా చాంపియన్‌షిప్స్‌లో రెండో స్థానం సాధించిలిలి గట్టిగా పేరు తెచ్చుకున్నాడు. వెజిటేరియన్ బాడీబిల్డర్‌గా ప్రపంచ స్థాయిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించాడు. శాకాహార జీవనశైలితోనూ అంతటి మస్సిల్ బిల్డ్‌ను ఎలా సాధించవచ్చో తన బయోగ్రఫీ, ఫిట్‌నెస్ వ్లాగ్స్‌లో వివరించుతూ అనేక మందికి ప్రేరణగా నిలిచాడు. బాడీబిల్డింగ్‌లో సత్తా చాటుకున్న తర్వాత లిలివరీందర్ బాలీవుడ్ వైపుకి అడుగుపెట్టి, పలు సినిమాల్లో కీలకపాత్రలు పోషించాడు.లిలి ముఖ్యంగా లిలిసల్మాన్ ఖాన్ నటించిన ‘టైగర్ 3’లో అతని పాత్ర ప్రేక్షకులను ఆకట్టుకుంది. అతడి దేహ ధారణ, స్క్రీన్ ప్రెజెన్స్ బాడీబిల్డర్‌లకు ఉన్న స్టీరియోటైప్స్‌ను బ్రేక్ చేసింది. అతడి మరణ వార్త తెలుసుకున్న అభిమానులు సోషల్ మీడియాలో సంతాపం వ్యక్తం చేస్తున్నారు.లిలి ఫిట్‌నెస్ ఐకాన్‌గా ఎన్నో మంది చూసిన వ్యక్తి ఇంత త్వరగా మరణించడం షాకింగ్ అని కామెంట్లు పెడుతున్నారు. “బలం ఉన్నా... గుండె జాగ్రత్తగా చూడాలి” అని ఫిట్‌నెస్ నిపుణులు కూడా హార్ట్ హెల్త్‌పై అవగాహన పెంచాలని సూచిస్తున్నారు. ఒక ప్రొఫెషనల్ బాడీబిల్డర్ నుంచి ప్రేరణ పొందిన యువతరం పెద్ద సంఖ్యలో ఉండటంతో, వరీందర్ ఆకస్మిక మరణం వారి మనసులను బాదేసింది.

## ఆర్కిటిక్ ఓపెన్‌లో మెరుపు - సెమీస్‌కు దూసుకెళ్లిన అన్మోల్ ఖర్బ్



భారత బ్యాడ్మింటన్‌కు మరో కొత్త నక్షత్రం వెలుగుతుందని సూచించే ప్రదర్శనను యువ షట్లర్ అన్మోల్ ఖర్బ్ అందించింది.లిలి ఫిన్‌లాండ్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక లిలిఆర్కిటిక్ ఓపెన్ సూపర్ 500 టోర్నమెంట్‌లిలిలో అద్భుతమైన ఆటతీరుతో ఆమె సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్‌లో 18 ఏళ్ల అన్మోల్, డెన్మార్క్‌కు చెందిన అమేలి షుల్జ్‌ను 21%-15, 21-%14 సెట్స్ తేడాతో చిత్తుగా ఓడించింది.లిలి మొదటి నుంచే మ్యాచ్‌పై కంట్రోల్ సాధించిన అన్మోల్, అటాకింగ్ షాట్లు, నెట్ గేమ్‌తో ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశమివ్వలేదు. సూపర్ 500 స్థాయి టోర్నీలో సెమీస్టేజ్‌కు చేరడం అన్మోల్ కెరీర్‌లో ఇదే మొదటిసారి.లిలి అంతర్జాతీయ వేదికపై ఇంత త్వరగా ప్రభావం చూపిన ఈ యువతిపై ప్రస్తుతం లిలిభారత బ్యాడ్మింటన్ అభిమానులు పెద్ద ఆశలు పెట్టుకున్నారు.లిలి పీవీ సింధు, సైనా నెహ్వాల్ తర్వాత వచ్చే తరం టాలెంట్‌లో అన్మోల్ పేరు ముందుసారిగా వినిపించడం, దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఆటగాళ్ల ప్రపంచంలో 18 ఏళ్ల వయసులోనే ఇలాంటి ప్రదర్శన ఇవ్వడం చిన్న విషయం కాదు.లిలి ఆత్మవిశ్వాసం, వేగం, టెక్నిక్‌మూడింటినీ సమతూకంగా చూపిన అన్మోల్, సెమీస్‌లో కూడా తన దూకుడు కొనసాగిస్తుందని అభిమానులు నమ్ముతున్నారు. ప్రస్తుతం భారత బ్యాడ్మింటన్‌కు అవసరమైనది ఇలాంటి ఫ్రెష్ ఎనర్జీ.లిలి ఆ గ్యాప్‌ను అన్మోల్ నింపగలదనే నమ్మకం కోచ్‌లు, ట్రేడ్ వర్గాల్లో పెరుగుతోంది. సెమీఫైనల్ మ్యాచ్‌కు దేశం మొత్తం ఆమెపై దృష్టి పెట్టింది.

## చొరబాట్లే ముస్లిం జనాభా పెరుగుదలకు
# కారణమని అమిత్ షా వాదన


డెస్క్ : దేశంలోని కొన్ని ప్రదేశాల్లో ముస్లిం జనాభా అసాధారణంగా పెరుగుతున్న అక్రమ చొరబాట్లే కారణమని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. ఇది కేవలం జనాభా గణాంకాల విషయం మాత్రమే కాదని, దేశ భద్రతకే ఇది ఒక పెద్ద హెచ్చరికగా భావించాలని ఆయన సూచించారు. నరేంద్ర మోహన్ స్మారకోపన్యాసంలో మాట్లాడిన అమిత్ షా, చొరబాట్లను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్న పార్టీల వైఖరిని తీవ్రంగా విమర్శించారు. 2011 జనాభా లెక్కలను ఉదహరిస్తూ అసోంలో ముస్లిం జనాభా పదేళ్ల వ్యవధిలో దాదాపు ముప్పై శాతం పెరిగిందని, పశ్చిమ బంగాల్‌లో కొన్ని జిల్లాల్లో ఈ వృద్ధి నలభై శాతానికి పైగానే నమోదైందని ఆయన వివరించారు. సరిహద్దు ప్రాంతాల్లో అయితే ఈ వృద్ధి మరింత ఎక్కువగా ఉందని, ఇది సహజ వృద్ధి కాదని ఆయన స్పష్టం చేశారు. ఇటువంటి మార్పులు కేవలం జనాభాపరమైన అంశాలు మాత్రమే కాకుండా భూభౌగోళిక, సామాజిక సమతుల్యతను కూడా ప్రభావితం చేస్తాయని అమిత్ షా హెచ్చరించారు.

ఓటు బ్యాంకు విధానాల కోసం కొంతమంది రాజకీయ నాయకులు చొరబాటుదారులకు రక్షణ కల్పిస్తున్నారని ఆరోపిస్తూ, ఇది దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరమని ఆయన అన్నారు. గుజరాత్, రాజస్థాన్‌లకు కూడా సరిహద్దులు ఉన్నప్పటికీ అక్కడ ఇలాంటి పరిస్థితులు కనిపించకపోవడం ఏం సూచిస్తోందని ప్రశ్నించారు. సరిహద్దు భద్రత కేవలం కేంద్ర భద్రతా దళాల బాధ్యత మాత్రమే కాదని, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చొరబాట్ల నిరోధంలో తమ పాత్రను నిబద్ధతతో నిర్వర్తించాల్సి ఉందని ఆయన స్పష్టం చేశారు. భౌగోళిక పరంగా ప్రతి సరిహద్దు ప్రాంతంలో కంచెలు ఏర్పాటు చేయడం సాధ్యమేనని చెప్పలేమని, అలాంటి సందర్భాల్లో స్థానిక పరిపాలనా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని ఆయన గుర్తుచేశారు. చొరబాట్ల వల్ల కొన్నిచోట్ల ఆదివాసీ జనాభా శాతం కూడా తగ్గిపోతున్నదని, ఇది భవిష్యత్తులో సామాజిక నిర్మాణంపై తీవ్ర ప్రభావం చూపవచ్చని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.



వేద న్యూస్

ఆదివారం అక్టోబర్ 12, 2025



## ఫ్లాప్‌ల మధ్య ఒక్క హీరోయిన్ సెంసేషన్!"

సినిమా: ప్రస్తుతం ఓ హీరోయిన్ త్రోబ్యాక్ ఫోటో ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. అప్పట్లో బొద్దుగా కనిపించిన ఈ ముద్దుగుమ్మ.. ఇప్పుడు మాత్రం సన్నజాజి తీగల మారిపోయింది. తెలుగులో ఆమె చేసిన సినిమాలన్నీ అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. కానీ మలయాళంలో ఆమె నటించిన ఒక్క మూవీ భారీ విజయాన్ని అందుకుంది. దీంతో ఇప్పుడు ఏ స్టార్ హీరో సాధించలేని రికార్డ్ క్రియేట్ చేసింది. ఇంతకీ ఆమె ఎవరంటే.. దక్షిణాది సినీప్రియులకు ఇష్టమైన హీరోయిన్. తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో ఆమె చేసిన సినిమాలన్నీ అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. దీంతో మలయాళీ ఇండస్ట్రీకి షిఫ్ట్ అయ్యింది. అక్కడ బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ అందుకుంటూ దూసుకుపోతుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? సెలబ్రెటీ ఫ్యామిలీ నుంచి సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఇప్పుడు ఆమె నటించిన సినిమా ఏకంగా రూ.300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. పైన ఫోటోలో కనిపిస్తున్న ఈ అమ్మడు.. కీర్తి సురేష్ బెస్ట్ ఫ్రెండ్. అలాగే స్టార్ హీరోలతో సినిమాలు చేసిన హీరోయిన్. ఆమె మరెవరో కాదు.. కేరళ కుట్టి కళ్యాణి ప్రియదర్శన్. డైరెక్టర్ ప్రియదర్శన్, ఒకప్పటి హీరోయిన్ లిస్సీ దంపతుల కుమార్తె. ప్రస్తుతం మలయాళంలో అనేక హిట్స్ అందుకున్న ముద్దుగుమ్మ కళ్యాణి. ఇటీవల మలయాళంలో కళ్యాణి నటించిన లోక చాప్టర్ 1, చంద్రాయం ఓడుం కుతిరాయుం చాదుం కుతిరాయుం చిత్రాలు విడుదలయ్యాయి. ఇందులో లోక మూవీ రూ.300 కోట్ల క్లబ్ లోకి చేరింది. 2017లో అక్కినేని అఖిల్ నటించిన హలో సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ మూవీ ఫ్లాప్ అయ్యింది. కానీ అందంతో కట్టిపడేసింది కళ్యాణి. ఆర్కిటెక్చరల్ డిజైన్ చదివిన కళ్యాణి, నటనలోకి రాకముందు చిత్ర పరిశ్రమలో పనిచేసింది. విక్రమ్ 'ఇరుముగన్' , హృతిక్ రోషన్ 'క్రిష్ 3' చిత్రాలలో కళ్యాణి ఆర్ట్ డైరెక్టర్ అసిస్టెంట్‌గా పనిచేసింది. మలయాళంలో 'వరణీ అవశ్యముండ్' సినిమాతో అరంగేట్రం చేసింది. మరక్కర్ అరబికడలింటే సింహం, బ్రో డాడీ, హృదయం, తల్లుమల వంటి చిత్రాలతో పాపులర్ అయ్యింది.

## అడ్వెంచర్ రోల్స్ కావాలంటున్న తమన్నా



సినిమా తెలుగు టూ తమిళం వయా హిందీ అన్నట్లు ఉంటుంది ఈమె కెరీర్. అన్నిచోట్లా జెండా పాతేసారు. 20 ఏళ్లుగా సినిమాలు చేస్తూనే ఉన్నారు. తాజాగా స్పెషల్ సాంగ్స్‌కు కేరాఫ్ అడ్రస్ అయిపోయారు మిల్కీ బ్యూటీ. ముఖ్యంగా బాలీవుడ్‌లో తమన్నాకు డిమాండ్ మామూలుగా లేదిప్పుడు. ఓవైపు హీరోయిన్‌గా నటిస్తూనే.. మరోవైపు స్పెషల్ సాంగ్స్ చేయడం తమన్నా స్పెషల్. అంతేకాదు.. తమన్నా తమ సినిమాలో చిందేస్తే సినిమా హిట్ అని నమ్ముతుంటారు మేకర్స్. రైడ్ 2, స్త్రీ 2 ఇలా చాలా వరకు తమన్నా స్పెషల్ అప్పియరెన్స్ ఇచ్చిన సినిమాలు కాసులు కురిపించడంతో ఈ సెంటిమెంట్ మరింత బలపడింది. ఇన్నేళ్ల కెరీర్‌లో ఎన్నో సినిమాలు చేసారు తమన్నా.. ఇప్పుడు వెబ్ సిరీస్‌లు కూడా చేస్తున్నారు. యాక్షన్, కామెడీ, హిస్టారికల్, హార్రర్.. అన్ని జోనర్స్ ఆల్‌మోస్ట్ టచ్ చేసారు మిల్కీ బ్యూటీ. ఇన్ని చేసిన తనకు అడ్వంచరస్ రోల్ చేయాలనే కోరిక మాత్రం అలాగే ఉండిపోయిందంటున్నారు ఈ సీనియర్ హీరోయిన్. ఇప్పటి వరకు ఆ రోల్ తనకెవరూ ఆఫర్ చేయలేదన్నారు ఈమె. ఇండియన్ సినిమాలో హీరోయిన్లతో అడ్వంచరస్ రోల్స్ ఎవరూ పెద్దగా ఎక్స్‌ప్లోర్ చేయలేదని.. తనకు అలాంటి క్యారెక్టర్స్ చేయాలని ఉందంటూ మనసులో మాట బయటపెట్టారు తమన్నా. బాహుబలిలో యాక్షన్ సీక్వెన్స్‌లు అదరగొట్టిన తమన్నాకు పూర్తిస్థాయి అడ్వంచరస్ రోల్ చేసే ఆఫర్ ఇచ్చే ఆ దర్శకుడెవరో చూడాలిక.

## "సితార బ్యానర్‌లో శింబు సెటప్?"

సినిమా : తమిళ సూపర్‌స్టార్ సిలంబరసన్ (సింబు) తెలుగులో సినిమా చేయబోతున్నట్లు తెలుస్తుంది. ప్రముఖ తెలుగు నిర్మాణ సంస్థ సితారా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ శింబుతో సినిమా ఓకే చేసినట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై చిత్ర నిర్మాత నాగవంశీ స్పందించాల్సి ఉంది. ఈ ప్రాజెక్ట్ తెలుగుతో పాటు తమిళంలో ఏకకాలంలో తెరకెక్కుతుండగా.. ఈ చిత్రంతో టాలీవుడ్‌కి కొత్త దర్శకుడు పరిచయం కాబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై సితార బ్యానర్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మన్మథ, వల్లభ, మానాడు సినిమాలతో తెలుగులో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు శింబు. రీసెంట్‌గా మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన థగ్ లైఫ్‌లో కూడా కీలక పాత్రలో మెరిశాడు. అయితే శింబు చాలా రోజుల తర్వాత తెలుగు సినిమా




చేస్తుండటంపై ప్రేక్షకులలో ఆసక్తి నెలకొంది.

## రాజమౌళికి శుభాకాంక్షలు తెలిపిన మహేశ్ బాబు

సినిమా : తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ఈరోజు తన 52వ జన్మదినాన్ని జరుపుకుంటున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఆయనకు సినీ ప్రముఖులు, అభిమానుల నుంచి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. స్టార్ హీరో మహేశ్ బాబు కూడా ఆయన బర్త్ డే విషెస్ తెలిపారు. రాజమౌళికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మహేష్ బాబు 'ఎక్స్' (ట్విట్టర్) లో ఓ ప్రత్యేకమైన పోస్ట్ చేశారు. "ఒకే ఒక్కడు ఎస్.ఎస్. రాజమౌళి గారికి జన్మదిన శుభాకాంక్షలు! మీకు భవిష్యత్తులో అన్నీ ఉత్తమంగానే జరగాలని ఆశిస్తున్నాను. అద్భుతమైన పుట్టినరోజు జరుపుకోండి సర్" అంటూ మహేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రస్తుతం వీరిద్దరి కాంబినేషన్‌లో 29 అనే వర్కింగ్ టైటిల్‌తో ఓ భారీ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే.





## పెళ్లి పీటలెక్కుతున్న త్రిష.. పెద్దలు చూసిన సంబంధానికి గ్రీన్ సిగ్నల్

సినిమా : ఆ తర్వాత మనసుకు నచ్చిన వ్యక్తి దొరికినప్పుడు పెళ్లి చేసుకుంటానని చెప్పిన త్రిష.. కెరీర్ మీద ఫోకస్ పెట్టింది. తాజాగా, ఆమె తల్లిదండ్రులు ఓ సంబంధం చూసారని, దానికి త్రిష గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా టాక్ నడుస్తుంది. తాజా సమాచారం ప్రకారం,చండీఘర్‌కు చెందిన ఓ యువకుడితో త్రిష పెళ్లి సంబంధం ఖాయమైనట్లు తెలుస్తోంది. అతడు ఆస్ట్రేలియాలో స్థిరపడి బిజినెస్ చేస్తున్నట్టు సమాచారం. ఇటీవల తన వ్యాపారాన్ని భారత్‌లో విస్తరించాడని కూడా చెబుతున్నారు. ఇరు కుటుంబాల పెద్దలు ఓకే అనటంతో త్రిష కూడా ఈ సంబంధానికి ఓకే చెప్పినట్లు కోలీవుడ్‌లో చర్చ నడుస్తుంది. అయితే దీనిపై .. త్రిష నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ప్రస్తుతం త్రిష చిరంజీవి హీరోగా నటిస్తున్న భారీ చిత్రం 'విశ్వంభర' లో నటిస్తోంది. అదే సమయంలో తమిళంలో 'కరుప్పు' అనే చిత్రంలోనూ కీలక పాత్ర పోషిస్తోంది. ఇవే ప్రస్తుతం ఆమె చేతిలో ఉన్న ప్రధాన ప్రాజెక్టులు. త్రిషకు గతంలో ఉన్నంత క్రేజ్ ఇప్పుడు లేకపోవడంతో ఈ రెండు సినిమాలపై చాలా ఆశలు పెట్టుకుంది. ఇక బాలీవుడ్‌లో కూడా త్రిష రీఎంట్రీకు ప్లాన్ చేస్తోందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఒక్క సినిమాతో బాలీవుడ్ ప్రయాణాన్ని ఆపేసిన త్రిష, ఇప్పుడు మళ్లీ తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకుంటోందట. మరి తాజాగా త్రిష పెళ్లికి సంబంధించి జరుగుతున్న ప్రచారంలో నిజం ఎంత ఉందనే విషయం తెలియాలంటే మరికొద్ది రోజులు ఆగాల్సిందే. అయితే.. ఏదిఏమైనా తమ అభిమాన నటి పెళ్లి ఈసారి ఖాయమని అంటున్నారు ఆమె అభిమానులు.



## పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' తాజా అప్‌డేట్ ..



సినిమా : పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు మరోసారి ఉత్సాహాన్ని కలిగించే అప్‌డేట్ బయటకు వచ్చింది. ఇటీవల విడుదలైన చిత్రం మంచి విజయాన్ని నమోదు చేయడంతో, ఇప్పుడు అభిమానుల చూపు పూర్తిగా ఆయన తదుపరి ప్రాజెక్ట్ "ఉస్తాద్ భగత్ సింగ్ ' మీదే ఉంది. ఇంతకు ముందు ఈ చిత్రం 2026 మహాశివరాత్రి సందర్భంగా విడుదలవుతుందన్న వార్తలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేశాయి. అయితే తాజా ఇంటర్వ్యూలో నిర్మాత రవి కిరణ్ ఈ అంశంపై స్పందిస్తూ స్పష్టతనిచ్చారు. రవి కిరణ్ మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ తన భాగం షూటింగ్ పూర్తిచేశారు. దర్శకుడు హరీష్ శంకర్ రేపటి నుంచి కొత్త షెడ్యూల్ మొదలుపెడుతున్నారు. షూటింగ్‌లో ఇంకా 20 నుంచి 25 రోజుల పని మిగిలి ఉంది. ఆ తర్వాత నిర్మాణం పూర్తవుతుంది. ప్రేక్షకులకి అనుకూలంగా ఉండే డేట్‌ని చూసి మూవీని రిలీజ్ చేస్తామని రవి కిరణ్ అన్నారు.దీంతో సమ్మర్ 2026లో సినిమా థియేటర్లకు వచ్చే అవకాశం ఉన్నట్లు ట్రేడ్ వర్గాల్లో చర్చలు నడుస్తున్నాయి. అయితే నిర్మాత మాత్రం ఇంకా అధికారిక విడుదల తేదీ నిర్ణయించలేదని చెప్పారు. ఈ సినిమాను హరీష్ శంకర్ డైరెక్ట్ చేస్తున్న విషయం తెలిసిందే. గతంలో 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరూ మళ్లీ కలుస్తుండటంతో అంచనాలు ఓ రేంజ్‌లో ఉన్నాయి. ఈ మూవీకి సంగీతం దేవి శ్రీ ప్రసాద్ అందిస్తున్నారు. ఈ ముగ్గురు కాంబినేషన్‌లో సినిమా వస్తుంది అంటే మరోసారి మాస్ ఫ్యాన్స్ కి పండగే అని చెప్పాలి. చిత్రంలో రాశీ ఖన్నా, శ్రీలీలా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ ఇద్దరూ టాలీవుడ్‌లో మంచి క్రేజ్ ఉన్న నటీమణులు. బ్యూటీతో పాటు పెర్ఫామెన్స్ పరంగా కూడా ఈ చిత్రానికి వారు కీలకంగా మారనున్నారు. తాజాగా విడుదలైన మూవీ విజయంతో పవన్ స్టార్డమ్ మరింత పటిష్టంగా మారింది. దీని ప్రభావం 'ఉస్తాద్ భగత్ సింగ్'పైన భారీగా కనిపిస్తోంది. పవన్ పాత్ర స్టైల్, పవర్, మాస్ యాంగిల్ అన్నీ కలగలిసిన క్యారెక్టర్‌గా డిజైన్ చేశారని సమాచారం. ఈ సినిమాతోను పవన్ మరో మంచి హిట్ కొట్టడం ఖాయం అంటున్నారు.



Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073